# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ శ్రీనివాసరావు

**పెన్ పవర్ కారంపూడి జులైవ 17**

మదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు యువత దూరం ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాలు వాడకంతో జీవితాలు నాశనమై భవిష్యత్తు లేకుండా పోతుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యతోపాటు మంచి ఆరోగ్యం కోసం నిత్యం యోగా, వ్యాయామం



చేయాలన్నారు. మండలంలో డ్రగ్స్ సరఫరా చేసిన, వాడిన వారిపై చట్టపరమైన తీసుకోబడును అన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి యువ మోర్చా స్టేట్ ట్రెజరర్ కృష్ణ చైతన్య



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 17**

తాడేపల్లి పార్టీ ఆఫీసులో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వక కలిసి బాపట్ల నియోజకవర్గం లో ఉన్న సమస్యలు, రాష్ట్రవ్యాప్తంగా టీచర్స్ సమస్యల గురించి బిజెపి యువ మోర్చా స్టేట్ ట్రెజరర్ కృష్ణ చైతన్య వివరించారు. మంత్రి నారా లోకేష్ స్థానకూలంగా స్పందించారు.

## హిందూ ధర్మం సనాతనమైనది దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి



**భట్టిప్రోలు పెన్ పవర్ జూలై 17**

భట్టిప్రోలు మండలం ఆళ్ళమూడి గ్రామంలోధార్మిక సమితి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ ధర్మం ప్రపంచంలో మిగతా అన్ని ధర్మాల కన్నా సనాతనమైనదని నిత్య నూతనమైనదని అలాంటి తల్లి లాంటి హిందూ ధర్మాన్ని వదిలి పరమతానికి మన హిందువులు వెళ్లకూడదని తెలియజేశారు. హిందూ ధర్మ రక్షణ గ్రామ ధార్మిక సమితి వహించాలని ప్రతి నెల గ్రామ ధార్మిక సమితి సమావేశాలు నిర్వహిస్తూ ప్రతి పౌర్ణమికి సామూహిక హారతులు సత్సంగ కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందూ ధర్మ రక్షణకు గ్రామ ధార్మిక సమితి కృషి చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు అందరూ ఆ విషయాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి మతమార్పిడులు జరగకుండా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు, సమరసత సేవా ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు. రేపల్లె ఖండ్ కన్వీనర్ క్రాప రవికుమార్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ, గ్రామ ధార్మిక సమితి కన్వీనర్ యేపూరి సోమేశ్వరరావు, రాజులపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల ఎంపీని కలిసిన దేవినేని నరేంద్ర





**బల్లికురవ పెన్ పవర్ జూలై 17**

మండల పరిధిలోని ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ ని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కృష్ణ ప్రసాద్ తో దేవినేని నరేంద్ర మాట్లాడుతూ పొగాకు రైతుల్ని ఎక్కువ పాయింట్లు పెట్టి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ప్రతి రైతు దగ్గర నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని ఎంపీ కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగు యువత అధ్యక్షులు అమరనేని వినోద్ కుమార్, మిన్నేకల్లు గ్రామానికి చెందిన వసంత వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ప్లాస్టిక్ దుకాణాలపై మున్సిపల్ అధికారుల దాడులు

## వ్యాపారులతో వాగ్వాదం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 17**

చిలకలూరిపేట : పట్టణంలోనీ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించే లక్ష్యంతో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ఆదేశాల మేరకు ప్లాస్టిక్ దుకాణాలపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని డివిజన్-2 ప్రాంతంలో ప్రధానంగా ఈ దాడులు జరిగాయి.

**ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తున్న వ్యాపారులు..:** ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం అవగాహన కల్పిస్తున్నప్పటికీ, చిలకలూరిపేటలోని కొందరు దుకాణదారులు లాభాపేక్షతో నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్లాస్టిక్ ఉత్పత్తులను యథేచ్ఛగా విక్రయిస్తున్నారని అధికారులు గుర్తించారు. ప్రభుత్వాల ప్రయత్నాలకు ఇది గండి కొడుతోందని అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు.

**తనిఖీల సందర్భంగా వాగ్వాదం**

ప్లాస్టిక్ దుకాణాలపై తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులకు, వ్యాపారులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రభుత్వ నిబంధనలను వివరిస్తూ చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించిన అధికారులను కొందరు వ్యాపారులు అడ్డుకున్నట్లు తెలిసింది. అయినప్పటికీ, మున్సిపల్ అధికారులు తమ తనిఖీలను కొనసాగించారు.

**ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా**

పర్యావరణ పరిరక్షణకు, ప్రజారోగ్యానికి ప్లాస్టిక్ వాడకం తీవ్ర విఘాతం కలిగిస్తుందని, అందుకే ప్రభుత్వాలు దీనిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాయని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు తెలిపారు.











ప్లాస్టిక్ రహిత చిలకలూరిపేట లక్ష్యంగా తమ తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానేసి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఆయన పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# యూట్యూబ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (వై.జె. ఏ.ఏపీ) కార్యవర్గ సమావేశం

**పెన్ పవర్, గుంటూరు, జులై.17**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూట్యూబ్ న్యూస్ చానల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయం నందు తేదీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి అధ్యక్షత ఈ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు..ఈ సమావేశంలో రాష్ట్ర నాయకత్వం సభ్యులతో చర్చించి కొన్ని తీర్మానాలు చేయడం జరిగింది.

**ఏపీ. వై.జె.ఏ ఆమోదించిన తీర్మానాలు**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏపీడబ్ల్యూజే తో కలిసి రాష్ట్ర మూలో ఆంధ్రప్రదేశ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జర్నలిస్ట్ లు కలిసి పని చేయాలి అని తీర్మానించడం జరిగింది. ఏపీ లో అన్ని జిల్లాలలో ఆంధ్రప్రదేశ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన సభ్యుల చేరిక, నూతన జిల్లాల ఏర్పాటు కు సంబంధించి తీర్మానం చేయడం జరిగింది. ఏపీ లో యూట్యూబ్ న్యూస్ చానల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన సభ్యుల తో కమిటీలు ఏర్పాటు, అసోసియేషన్ అభివృద్ధి చేసేందుకు చేసేందుకు ఇంచార్జ్ లను నియామకం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూట్యూబ్ న్యూస్ చానల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ లో సభ్యత్వం పొందాలి అంటే ఆ యూట్యూబ్ న్యూస్ చానల్స్ కు లోగో ట్రేడ్ మార్క్ రిజిస్ట్రేషన్ మరియు బ్రాడ్కాస్టింగ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని, ఈ రిజిస్ట్రేషన్ ఉన్న వారినీ మాత్రమే యూట్యూబ్ న్యూస్ చానల్స్ వర్కింగ్ జర్నలిస్ట్ గా గుర్తించి సభ్యత్వం ఇవ్వడం జరుగును అని .ఏపీ.వై జె ఏ జర్నలిస్ట్ అసోసియేషన్ తీర్మాన చేయడం జరిగింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఏపీలో ఏపీడబ్ల్యూజే ఎఫ్ యూనియన్ అనుబంధం గా కలిసి పని చేస్తాం అని, ఏపీలో యూట్యూబ్ న్యూస్ చానల్స్ జర్నలిస్ట్ లను కలుపుకొని వెళ్తాం అని ఏపీడబ్ల్యూజే ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు ప్రకాశం జిల్లా మహాసభలో తీర్మానం



ప్రవేశపెట్టడం జరిగింది అని గుండారెడ్డి.మల్లికార్జున రెడ్డి ఈ సందర్భంగా కార్యవర్గ సమావేశం లో సభ్యులకు తెలియజేశారు..మా యొక్క ఏపీ యూట్యూబ్ న్యూస్ చానల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ లో సభ్యత్వం పొందాలి అనే వర్కింగ్ జర్నలిస్టుల కు వారి చానల్స్ కి రిజిస్ట్రేషన్ లు తప్పనిసరి అని గుండారెడ్డి అన్నారు. ఏపీలో రిజిస్ట్రేషన్ లేని యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తించి అటువంటి వారు ఫేక్ ఐడి కార్డ్స్ తో తిరిగే వారికి కట్టడి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టర్లు కు, జిల్లా ఎస్పీ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేస్తాం అని, జర్నలిజాన్ని కాపాడాలన్నదే మా యూనియన్ ముఖ్య ఉద్దేశం అని అధ్యక్షులు గుండారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూట్యూబ్ న్యూస్ చానల్స్ ఆఫ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వల్లూరు మధు సుధను రావు ,వైస్ ప్రెసిడెంట్ కె.సురేష్ బాబు , ఆర్గనైజింగ్ సెక్రటరీ అనిల్ కుమార్ , సభ్యులు బి. ఎలియాజర్, మామిడాల.శ్రీనివాస రావు, సాధారణ రాష్ట్ర స్థాయి నాయకులు రొడ్డా. తిరుపతయ్య , ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్ కుమార్, అనకాపల్లి జిల్లా సభ్యులు నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో పీ - 4 గేమ్ ఛేంజర్ - ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**పెన్ పవర్, గుంటూరు, జులై.17**

ఆంధ్రప్రదేశ్ లో 2029 నాటికి పేదరికాన్ని దూరం చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన పబ్లిక్- ప్రైవేటు - పీపుల్ - పార్ట్‌నర్‌షిప్ పి .4 ఒక గేమ్ ఛేంజర్ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో టీడీపీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 20వేల పేద కుటుంబాలను డివిజన్ల వారిగా ప్రభుత్వం గుర్తించిందని, ఆ కుటుంబాలను దత్తత తీసుకొనే మార్గదర్శులను గుర్తించి, వారికి అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన ఈ కార్యక్రమానికి వ్యక్తులు, సంస్థల నుంచి మంచి స్పందన వస్తోందని, పి - 4 విధానం ద్వారా రాష్ట్రంలోని పేదరికాన్ని (జీరో పావర్టీ) నిర్మూలించడానికి సమాజంలో ఉన్నత స్థితిలో వున్న వ్యక్తులు, పేదరికంలో అట్టడుగున వున్న పేదలను దత్తత తీసుకుంటే పేదరికం నిర్మూలించబడుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# కూటమి నాయకులే అక్రమంగా గ్రావెల్ రవాణా చేస్తున్నారు

### పేట గవర్నమెంట్ హాస్పిటల్ ప్రారంభించింది నా హయాంలోనే

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త విడదల రజని ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 17**

చిలకలూరిపేట : కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేయాలని బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చిలకలూరిపేట పట్టణంలోని మాజీమంత్రి, పేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త విడదల రజని ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లాలోని మోదుగుల వేణుగోపాల్, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గజ్జల భార్గవ్ రెడ్డి, నాగార్జున యాదవ్ ముఖ్య నాయకులతో రజిని తన నివాసం దగ్గర బహిరంగ సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ సూపర్ సిక్స్ అనేక వాగ్దానాలు ఇచ్చి చంద్రబాబు ప్రజలను మోసం చేశాడన్నారు. ప్రతి విద్యార్థికి తల్లికి వందనమని కొంతమందికే ఇచ్చి తల్లుల ఉసురు పోసుకున్నారని తెలిపారు. 2014 -2019 వరకు చంద్రబాబు ఎన్ని మోసాలు చేశాడో రాష్ట్ర ప్రజలు అన్ని చూస్తూనే ఉన్నారన్నారు. అవినీతి ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగుజాడల్లోని




అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ ముద్ర వేసుకున్న ఘనాపాటి ప్రత్తిపాటి అని చిలకలూరిపేట ప్రజానీకానికి ప్రత్యేకంగా చెప్పనవసరలేదన్నారు. ఆరోగ్య శాఖ మంత్రిగా నేను ఉన్నప్పుడు చిలకలూరిపేట గవర్నమెంట్ హాస్పిటల్ ప్రారంభించింది నా హయాంలోనే అని రజని గుర్తు చేశారు. కానీ ఇప్పుడున్న ఎమ్మెల్యే అన్నీ నేనే చేశానని ప్రజలను మభ్యపెడుతూ అవినీతి పాలనను కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో సుపరిపాలన కాదు నడుస్తుందని రెడ్బుక్ పాలన అని రజిని స్పష్టత చేశారు. ఇటీవల ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనే కొంతమంది కూటమి నాయకులే అక్రమంగా గ్రావెల్ రవాణా చేస్తున్నారని అడ్డుకున్నారు. జగనన్న హయాంలో చెప్పిన మ్యానిఫెస్టోని తూచా తప్పకుండా అమలు చేసింది జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అని తెలిపారు. జగనన్న హయాంలో ఎప్పుడైనా పొగాకు రైతులు రోడ్డెక్కార ఏ వ్యవస్థ అయినా దెబ్బతిన్నట్టు ప్రజలు అసహనం వ్యక్తం చేయలేదని తెలిపారు. ఈరోజు ప్రత్తిపాటి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పేకాట, మైనింగ్, రేషన్ మాఫియాలు అన్నీ కూడా ఎమ్మెల్యే కనుసనల్లోని విచ్చలవిడిగా జరుగుతున్నాయని రజిని తెలిపారు. రేపు రాబోయేది వైసీపీ ప్రభుత్వము కార్యకర్తల ప్రభుత్వమని రజనీ స్పష్టత చేశారు.

# 46 ఎకరాల్లో రూ.32 కోట్లతో పోలీస్ శిక్షణ కేంద్రం ఏర్పాటు

కరగ్రహారంలో పోలీస్ శిక్షణ కేంద్రానికి హోమ్ మంత్రి వంగలపూడి అనిత తో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర భూమిపూజ చేశారు.








**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 17**

రాష్ట్రంలోనే అతిపెద్ద పోలీస్ శిక్షణ కేంద్రానికి మచిలీపట్నంలో శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది. సుమారు 46 ఎకరాల్లో రూ.32 కోట్లతో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా.. ఉమ్మడి జిల్లా పోలీసు సిబ్బంది మొత్తానికి ఇక్కడే శిక్షణ ఇచ్చే అవకాశం లభిస్తుంది. మచిలీపట్నంలో ఇంత పెద్ద శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకరించిన మారిటైమ్ బోర్డుకు ధన్యవాదాలు. 15 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో అడ్మినిస్ట్రేషన్ భవనాల ఏర్పాటు ద్వారా పోలీసులకు అత్యుత్తమ శిక్షణ అందించే అవకాశం లభిస్తుంది. ఎక్సైజ్ అధికారుల శిక్షణ కేంద్రాన్ని ఇక్కడే ఏర్పాటు చేసేందుకు ప్రయతిస్తున్నా. గత ఐదేళ్లు రాష్ట్రంలో అరాచకాన్ని ప్రోత్సహించారు. దాడులు, దౌర్జన్యాలతో పోలీసు వ్యవస్థపై ప్రజల్లో ప్రతికూల పరిస్తితి కల్పించారు. కూటమి పాలనలో అధికారులకు గౌరవం ఇస్తున్నాం. ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నాం. గత ఐదేళ్లు ప్రభుత్వ ఆస్తుల్ని కబ్జా చేశారు. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూముల్ని ఆక్రమించుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఆస్తులు సృష్టించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నాం. బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేయడంతో.. భద్రత మరింత అవసరం. అవసరమైన మేరకు మచిలీపట్నం పరిధిలో మెరైన్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. బూతులు మాట్లాడే పట్ల కట్టిన చర్యలు తీసుకునేలా చట్టం చేయాల్సిన అవసరం ఉంది. అనైతిక వ్యాఖ్యల పట్ల మీడియా కూడా అప్రమత్తంగా ఉండాలి. పింగళి వెంకయ్య పేరును మచిలీపట్నం మెడికల్ కాలేజీకి పెట్టుకుని గౌరవించుకున్నాం. పింగళి వెంకయ్యకు భారతరత్న ఇచ్చే వరకు పోరాటం చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి: కోఆర్డినేటర్ శివకుమారి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 17:**

రైతులు రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించి, సేంద్రియ జీవన ఎరువులను వాడినట్లయితే ఎరువులపై ఇస్తున్న రాయితీలు మా రాష్ట్ర ప్రభుత్వానికి వస్తాయి అన్నారు. మండలంలోని తూబాడు గ్రామంలో గురువారం జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ కోఆర్డినేటర్ ఎం.శివకుమారి పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా శివకుమారి మాట్లాడుతూ జీవన ఎరువుల్లో వామ్( వీఆర్ఏం) మిరప ఇతర మెట్ట పంటలకు చాలా యు అనుకూలంగా ఉంటదన్నారు. దీనివల్ల సూక్ష్మ పోషకాలు మొక్కలకు బాగా అందుబాటులో ఉండి నెలలోనే వాస్వరం అందటం ఎండు తెగులు రాకుండా ఉండటం జరుగుతుంది అన్నారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని ఏం. అరుణ మాట్లాడుతూ నేలను ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంటతో నేలను కప్పి ఉంచినట్లయితే నేలలో సూక్ష్మజీవులు పెంపొంది నేల ఆరోగ్యంగా బాగుపడుతుంది అన్నారు. పురుగుమందులను అవసరాన్ని బట్టి మాత్రమే వాడాలి అన్నారు. రెండు లేదా మూడు నాలుగు మందులు కలిపి వాడరాదు అన్నారు. మండల వ్యవసాయ అధికారి శ్రీలత రైతులకు పొలం పిలుస్తుంది కార్యక్రమం పై అవగాహన కల్పించారు. రైతులు రైతులు సాగు చేసే పంటలను తమ పేరుతో రైతు భరోసా కేంద్రంలో నమోదు చేయించుకోవాలన్నారు. రైతులకు జిల్లా వనరుల కేంద్రం వారి రైతులకు అవసరమైన కరపత్రాలను జీవన ఎరువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఏవోలు, రైతులు పాల్గొన్నారు.

## పేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా షేక్ కరీముల్లా నియామకం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 17**

వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా షేక్ కరీముల్లాను నియమిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. షేక్ కరీముల్లా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతున్నారు. సుదీర్ఘకాలంగా పార్టీకి ఆయన అందిస్తున్న సేవలు, నిబద్ధతను గుర్తించి ఈ నియామకం చేపట్టినట్లు తెలుస్తోంది. కరీముల్లా నియామకం పట్ల స్థానిక తెలుగుదేశం శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈయన నియామకంతో మార్కెట్ యార్డ్ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగుతాయని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## హైకోర్టు జడ్జిగా బట్టు గారు తిరిగి వస్తున్నారు

# జగన్‌కి గుండెల్లో దడదడ

### రాచకొండ లక్ష్మయ్య.




**పెన్ పవర్, గుంటూరు, జూలై. 17**

గత వైసీపీ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చుక్కలు చూపించి,చట్టాన్ని పరిచయం చేసి. మొట్టికాయలు వేసిన న్యాయమూర్తి.జస్టిస్ బట్టు దేవానంద్. 2020 జనవరి 13 నుంచి ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పని చేసిన ఆయన 2023 ఏప్రిల్ 10న మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. వాస్తవానికి బట్టును బదిలీ చేయించింది కూడా.మాజీ ముఖ్యమంత్రి జగనే అనే ప్రచారం ఉంది. అప్పట్లో బట్టు బదిలీని వ్యతిరేకిస్తూ. న్యాయవాదులు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించారు. అయితే.ఇప్పుడు ఆయన తిరిగి ఏపీకి వస్తున్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా తిరిగి బట్టును నియమిస్తూ. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో మద్రాస్ హైకోర్టులో జస్టిస్ బట్టు రిలీవ్ కావడంతోనే ఏపీలో బాధ్యతలు తీసుకుంటారు. ఈ పరిణామం.ఈ వైసీపీ మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలకు నాయకులకు మింగుడుపడడం లేదు. ఎందుకంటే.చట్టం, న్యాయం ప్రకారం. ముక్కుసూటిగా వ్యవహరించే న్యాయమూర్తుల్లో జస్టిస్ బట్టు ముందుంటారని న్యాయ వర్గాలు చెబుతాయి. ఆయన పనితీరు, ఇచ్చిన తీర్పులు కూడా అలానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో వైసీపీ చేస్తున్న దూకుడు ప్రవర్తనకు, యాగీకి.ఇక పై చెక్ పడనుందని న్యాయనిపుణులు చెబుతున్నారు. అయితె కేసులు ఆయన సమక్షానికి వెళ్తేనే చట్టం ప్రకారం ఏదైనా చేయగలరని అంటున్నారు. ఈ సందర్భంగా గతంలో జస్టిస్ బట్టు ఇచ్చిన తీర్పులు, వైసీపీ ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసుకుంటున్నారు. పక్కా నిఖార్సుగా వ్యవహరించే న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్ పేరు తెచ్చుకోవడం గమనార్హం.

**గతంలో ఇచ్చిన తీర్పులు, చేసిన వ్యాఖ్యల్లో కొన్ని.**

సచివాలయాలకు వైసీపీ జెండా రంగులు వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. చట్ట ప్రకారం.. ప్రభు త్వ నిధులను దుర్వినియోగం చేసేందుకు సహకరించిన అధికారులపై ఫైన్లు వేశారు. డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డు పై రెక్కలు విరిచి కట్టి పోలీసులు అరెస్టు చేయడాన్ని తప్పుబట్టారు. ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తున్నట్టు తెలిపారు. పోలీసులకు వారెంట్లు జారీ చేశారు.అమరావతి రాజధాని రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నారని ప్రైవేటుగా ఆయన సంభాషించారు. మూడు రాజధానుల బిల్లు అమలును తొలుత నిలిపివేశారు.ఎక్కడ ఏ వేదిక దొరికినా. వైసీపీ సర్కారు లోపాలను పరోక్షంగా ఎత్తి చూపించేవారు. మా అమ్మాయి ఢిల్లీలో చదువుతోంది. మీ రాజధాని ఏది? అని అక్కడివారు అడిగితే చెప్పుకోలేక పోయింది. ఇదీ.. దుస్థితి" అని ఢిల్లీలోని ఓ కార్యక్రమంలోనే ఆయన వ్యాఖ్యానించారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచిన కూటమి ప్రభుత్వం




**వేటపాలెం,పెన్ పవర్,జులై 17**

ఎన్నికల హామీలలో భాగంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చీరాల వైసీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ తలపెట్టిన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువార వేటపాలెం మండలంం రామన్నపేట పంచాయతీ పరిధిలోని బాపయ్య నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెంకటేష్ పాల్గొన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో గుర్తు చేస్తూ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ కుందేటి రమణ ఉప సర్పంచ్ దంతం సుబ్బారావు ,మండల అధ్యక్షుడు సాదు రాఘువ,బొడ్డు సుబ్బారావు, బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వేటపాలెం మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, చీరాల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వేటపాలెం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు,కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చిలిగుంటలో గ్రామంలో గడపగడపకు సుపరిపాలనలో ఎమ్మెల్యే

– కాగిత కృష్ణ ప్రసాద్

**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 17**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పెడన మండలం ముచ్చిలిగుంట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటినీ సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు అభివృద్ధి పనుల గురించి స్థానిక ప్రజలకు వివరించారు. సుపరిపాలనకు తొలి అడుగులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ పెడన నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామ పార్టీ అధ్యక్షులు క్లస్టర్ యూనిట్ పోలింగ్ బూత్ ఇన్చార్జిల ఆధ్వర్యంలో గడపగడపకు తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు.. చేయబోతున్న మంచిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు యూనిట్ బూత్ ఇన్చార్జులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# 1200 ఓటర్లు దాటిన పోలింగ్ స్టేషన్ల పరిధిలో నూతనంగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 17**

నియోజకవర్గంలో ఇప్పటివరకూ మొత్తం 242 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. గత ఎన్నికల సమయంలో 239 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఎన్నికల అనంతరం ఎన్నికల సంఘం వారు తీసుకున్న చర్యల మేరకు 1500 ఓటర్లు పైబడి ఉన్న పోలింగ్ కేంద్రాలు స్థానంలో కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.పట్టణ పరిధిలో 3 పోలింగ్ కేంద్రాలలో 1500 ఓటర్లు పైబడి ఉన్న కారణంగా నూతనంగా 3 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిన కారణంగా, ప్రస్తుతం 242 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. అయితే ఇటీవల ఎన్నికల సంఘం వారు తీసుకున్న చర్యలలో భాగంగా 1200 ఓటర్లు పైబడిన పోలింగ్ కేంద్రాలలో సైతం నూతనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్న మార్గదర్శకాల మేరకు పట్టణంలో 27 పోలింగ్ కేంద్రాలు, చిలకలూరిపేట రూరల్ మండలం పరిధిలో 4 పోలింగ్ కేంద్రాలు, నాదెండ్ల మండలం పరిధిలో 3 పోలింగ్ కేంద్రాలు నూతనంగా ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం వారు ప్రతి నెల జరిపే రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో సదరు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు గురించి చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులుమాట్లాడుతూ, ఓటర్లు సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నూతన



పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. నూతనంగా ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అధికారులు అందజేయడం జరిగింది.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు మురకొండ మల్లిబాబు,అజహరుద్దీన్, వైసిపి నుండి విడదల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నుండి ఎం. రాధా కృష్ణ, జనసేన నుండి కోట సాంబ,సుభాని, నవతరం నుండి రావు సుబ్రమణ్యం తదితరులు పాల్గొనగా,అధికారులు ఈ ఆర్ ఓ రమేష్, ఏఈఆర్ఓ లు పేట పురపాలక సంఘం కమీషనర్ పతి శ్రీ హరిబాబు,చిలకలూరిపేట తహసీల్దారు హుస్సేన్, నాదెండ్ల తహసీల్దారు చంద్ర శేఖర్, యడ్లపాడు తహసీల్దారు విజయ శ్రీ తదితరులు పాల్గొనడం జరిగింది.

## "స్వచ్ఛ భారత్ మిషన్ 2024-25" పోటీల్లో ప్రతిష్టాత్మక అవార్డు -కోవెలమూడి రవీంద్ర, పులి శ్రీనివాసులు.






**పెన్ పవర్, గుంటూరు, జులై.17**

జాతీయ స్థాయిలో గుంటూరు ఖ్యాతిని చాటడంలో కృషి చేసిన నగరపాలక సంస్థ ప్రజారోగ్య కార్మికులు, అధికారులు, నగర ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం న్యూ డిల్లోలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన 2024-25 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డ్ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర పురపాలక మంత్రి నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కె.పట్టాభిరాం, మేయర్ కోవెలమూడి రవీంద్రలు అవార్డ్ ని అందుకున్నారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ 2014 నుండి కేంద్ర ప్రభుత్వం దేశంలోని నగరాలు, పట్టణాల్లో స్వచ్ఛత పెంపొందించేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులను ప్రకటిస్తుందన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ ఏర్పాటు చేసి 10 ఏళ్ల నిండిన సందర్భంగా దేశంలో గతంలో ర్యాంక్ లు వచ్చి, ప్రస్తుతం స్వచ్ఛత ప్రమాణాల్లో ఉన్నత స్థానంలో నిలిచిన 23 నగరాలను సూపర్ స్వచ్ఛ లీగ్ నగరాలుగా ప్రకటించిందని, వాటిలో 3 నుండి 10 లక్షల జనాభా లోపు నగరాల్లో గుంటూరు నగరపాలక సంస్థ నిల్వడం గర్వకారణం అని అన్నారు. అలాగే 5 స్టార్ రేటింగ్ తో ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ సాధించామని పేర్కొన్నారు. అవార్డ్ దక్కిన స్ఫూర్తితో రానున్న కాలంలో గుంటూరులో తడి, పొడి వ్యర్ధాలను వేరువేరుగా పటిష్టంగా సేకరణ చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, పారిశుధ్యంపై బహుళ అవగాహన కార్యక్రమాలు, స్కూల్స్, కాలేజీల్లో విద్యార్ధుల భాగస్వామ్యం ద్వారా భవిష్యత్తులో గుంటూరు నగరాన్ని దేశంలోనే క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.

## అర్జీలను విచారించిన తాసిల్దార్ షాలిమా



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 17**

బాపట్ల జిల్లా:బాపట్ల జిఓ ఎంఎస్ 30 క్రింద హౌసెస్ రెగ్యులర్ కొరకు వచ్చిన అర్జీలను విచారణలో భాగంగా వెదుళ్లపల్లి గ్రామంలో కోళ్ల వెంకయ్య కాలనీ లో స్థానికులను విచారిస్తున్న తహసీల్దార్ షాలిమా, రెవిన్యూ సిబ్బంది.

## ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ల వినియోగం నిషేధం -ఇంచార్జి కమిషనర్ చల్లా ఓబులేసు

**పెన్ పవర్, గుంటూరు, జులై.17.**


గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజారోగ్యానికి భంగం కల్గిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా, ఇంటి నుండి స్టీల్ బాక్స్ లు తెచ్చుకునే వారికి చికెన్, మటన్ స్టాల్స్ ల్లో కేజీకి రూ.10 తగ్గింపుకు ఆయా షాపుల యజమానులు ఒప్పుకున్నారని ఇంచార్జి కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నగరంలోని హోటల్స్, చికెన్, మటన్ స్టాల్స్, కర్రీ పాయింట్స్ నిర్వాహకులతో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ ల వినియోగం నిషేధంపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వలన ప్రజారోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించేలా ప్రజలు చికెన్ లేదా మటన్ షాప్ లకు వెళ్ళే వారు ఇంటి నుండి స్టీల్ బాక్స్ లు తెచ్చుకుంటే వారికి కిలోకి రూ.10 తగ్గించడానికి ఆయా స్టాల్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆమోదం తెలపడం అభినందనీయమన్నారు. అలాగే చికెన్, మటన్ షాప్స్, కర్రీస్ పాయింట్స్ దగ్గర సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు నిషేదించామని బోర్డ్ లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజారోగ్య సిబ్బంది, అధికారులు, శానిటేషన్ కార్యదర్శులు తమ పరిధిలో ప్రజలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను వినియోగించకుండా అవగాహన కల్గించడం, విక్రయించే షాప్స్ కి అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. ప్రజలు తమ ఆరోగ్య రక్షణకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను వాడకుండా గుడ్డ లేదా జ్యూట్ సంచులను వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్, సిఎంఓహెచ్(ఇంచార్జి) టి.వెంకట కృష్ణయ్య, ఎంహెచ్ఓ(ఇంచార్జి) సోమశేఖర్, ప్రజారోగ్య అధికారులు, చికెన్, మటన్ షాప్స్, హోటల్స్, కర్రీ పాయింట్స్ నిర్వహకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి దిశగా పోస్ట్ ఆఫీసులు -మంత్రి పెమ్మసాని

**పెన్ పవర్, గుంటూరు, జులై 17**

సేవింగ్స్ బ్యాంక్, పేమెంట్స్ బ్యాంక్గా పోస్టాఫీసులు 24 నుంచి 48 గంటల్లో పార్సెల్స్ డెలివరీ దేశ సగటులో రెండింతలు వృద్ధి దిశగా ఏపీ పోస్టాఫీసులు మొబైల్ ఏటీఎం రూపంగా పోస్టల్ ఉద్యోగి తల్లికి వందనం పథకం ద్వారా గ్రామాలకు రూ.1500 కోట్లు పాతకాలంలో పోస్టాఫీస్ అంటే కేవలం లేఖలు పంపించే స్థలం మాత్రమే అనిపించేది. కానీ ఈ రోజుల్లో అది సేవింగ్స్ బ్యాంక్, పేమెంట్స్ బ్యాంక్, పార్సెల్ డెలివరీ కేంద్రంగా మారింది. ప్రతి గ్రామంలో పోస్టాఫీస్ ద్వారా అందుబాటులో లేని సేవలేమీ ఉండవు. ప్రజల జీవనంలో వాటి ప్రాముఖ్యత ఎంతో పెరిగింది. గత ఏడాది రూ.5వేల కోట్లతో దేశ వ్యాప్తంగా పోస్టల్ ఐటీ వ్యవస్థను పునరుద్ధరించి, ప్రతి పోస్టాఫీస్కి ఆధునిక సాంకేతికత అందజేసాము. ఇప్పుడు లెటర్లతో పాటు, పార్సెల్స్ ట్రాకింగ్, ఎస్ఎంఎస్ అప్డేట్స్, కేవలం 1-2 రోజుల్లోనే డెలివరీ వంటి సాంకేతిక సేవలు అందుబాటులో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్లో పోస్టల్ శాఖ సాధించిన 14% వృద్ధి, దేశ సగటు 7%తో పోల్చుకుంటే అద్భుతమైనది. అందరికీ మొబైల్ ఫోన్లు, బయోమెట్రిక్ డివైజులు, థర్మల్ ప్రింటర్లను అందజేసి, ప్రతి పోస్టల్ ఉద్యోగిని మొబైల్ ఏటీఎంగా మార్చే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. తల్లికి వందనం పథకం ద్వారా పంపిన ?10,000



కోట్లలో ?1,500 కోట్లకు పైగా గ్రామాల్లో పోస్టాఫీస్ సేవల ద్వారా చేరాయి. ఇంటి వద్దే ఈ సేవలు అందించడంతో ప్రజలకు అనుకూలంగా మారుతుంది. ఇటీవల 3,000 చదరపు అడుగులలో నిర్మించిన కొత్త పోస్టాఫీసులు ప్రైవేట్ సర్వీస్ కేంద్రాల కంటే మెరుగ్గా ఉంటాయని, ఖర్చులు ఎక్కువ అయినా కేంద్ర ప్రభుత్వం వాటిని మద్దతు ఇస్తున్నది. హరీష్ మాదుర్ సూచించిన ప్రతి సమస్యను నేను ఫాలోఅప్ చేస్తానని



భరోసా ఇస్తున్నాను. కేంద్ర రాజధానిలో ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి వచ్చి పాల్గొన్నందుకు హరీష్ ఆహ్వానం ఎంతో ముఖ్యమైంది. కోనసీమ ప్రజలు ఎంతో స్వచ్ఛమైన మనసుతో, సహనంతో ఉంటారు. వారి ఆత్మీయత, ప్రేమాభిమానానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పోస్టల్ ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## జగన్ తీరుపై హోం మంత్రి వంగలపూడి అనిత ఫైర్...

### పేర్ని నాన్నిపై నిప్పులు చెరిగిన హోమ్ మినిష్టర్ వంగలపూడి

**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 17**



హోం మంత్రి వంగలపూడి అనిత మీడియా సమావేశం.జగన్ మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాటలు చూస్తుంటే నవ్వొస్తోంది. ప్రజాస్వామ్యం గురించి జగన్ మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉంది నాడు ప్రతిపక్ష నాయకుడి ఇంటికి తాళ్లు కట్టినప్పుడు ప్రజాస్వామ్యం ఏమైంది..? ప్రతిపక్ష నాయకుడిని ఎయిర్ పోర్టుల్లో పోలీసులు, వైసీపీ గూండాలతో నిర్బంధించిన జగన్ నేడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నాడు అవినీతి, అరాచకానికి పరాకాష్టగా విత్తనం నాటిన వ్యక్తి జగన్.. వివేకానందరెడ్డి హత్య నుండి గట్టి విత్తనం వేశారు. ఎన్డీఏ కూటమిలో చంద్రబాబు అభివృద్ధి విత్తనాలు వేస్తున్నారు. క్వాంటం వ్యాలీ, ఒక డీప్ టెక్, టెక్నాలజీ వంటి మంచి విత్తనాలను చంద్రబాబు నాటుతున్నారు ప్రజలకు మంచి చేస్తుంటే తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. సినిమా డైలాగులు ఎవరైనా మాట్లాడొచ్చు అంటే ఆ రోజున మా నాయకుడు పట్టాభి బోసిడికే అనడంలో తప్పేముంది. బోసిడికే అన్న పదం సినిమా డైలాగుల్లో నుండి వచ్చిన పదమే కదా..? బోసిడికే అన్నందుకే మీ కార్యకర్తలకు బీపీలు వచ్చి ఎందుకు మా పార్టీ ఆఫీస్ లపై దాడి చేశారు..?. మరి మేం మీపై ఇప్పుడు ఎందుకు చర్యలు తీసుకోకూడదు జగన్ ఫోటో వేసి రప్పా రప్పా నరుకుతాం అంటే కేసులు పెట్టకూడదా..? జగన్ మాట్లాడితే మా వాళ్లు 50వేల మంది ఉన్నారు, ఆ తర్వాత నా చేతుల్లో కూడా ఉండదు అని బెదిరిస్తున్నారా..? ఇలా బెదిరించే 151 నుండి 11 సీట్లకు పడిపోయామన్న విషయాన్ని జగన్ గమనించాలి కూటమి ప్రభుత్వం న్యాయబద్ధంగా వెళుతుంది. చట్టప్రకారం తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ శిక్షిస్తాం.

**పేర్ని నానిపై నిప్పులు చెరిగిన హోమ్ మినిష్టర్ :** వంగలపూడి మంత్రిగా పని చేసిన పేర్ని నాని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడు. నోటికి ఇష్టం వచ్చినట్టు మాట్లాడటమే కాకుండా కుటుంబాల మధ్య కూడా చిచ్చు పెడుతున్నాడని ఆగ్రహం ఆత్మ విశ్వాసం సన్నగిల్లే పేర్ని నాని లాంటి వ్యక్తులు ఈ విధంగా వ్యవహరిస్తున్నారు. కన్ను కొట్టి రాత్రులు వేసేయాలంటాడు.. చంద్రబాబు వయసు గురించి మాట్లాడుతాడు వైసీపీ నేతల అవినీతికి చంద్రబాబు అడ్డంకిగా ఉన్నాడనే ఇటువంటి మాటలు మాట్లాడుతున్నారు. మేం ఏం మాట్లాడినా చెల్లుబాటు అవుతుంది అనుకోవద్దు. చట్టం అనేది ఒకటి ఉంది. ప్రజాస్వామ్యంలో చట్టానికి చాలా పవర్ ఉంది. రెచ్చగొట్టే వాళ్లపై చట్టపరమైన చర్యలు ఉంటాయి.

## పేదలను దత్తత తీసుకోండి -సంపన్నులకు ఎమ్మెల్యే చదలవాడ పిలుపు



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 17**

నరసరావుపేట మున్సిపల్ గెస్ట్ హౌస్లో గురువారం నిర్వహించిన పి4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్షిప్) - జీరో పావర్టీ కార్యక్రమ సమీక్ష సమావేశం లో నరసరావుపేట శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పేదరిక నిర్మూలన ఒక ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. ఇది ప్రతి మనిషి సామాజిక బాధ్యతగా భావించాలి. స్థితిమంతులు, వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు పేదలను దత్తత తీసుకుని వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చడానికి ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. పి4 పథకం గురించి వివరిస్తూ, ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని పేదరహితంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం చేపట్టబడిందని ఆయన తెలిపారు. ఉపాధి, విద్య, గృహ సౌకర్యం, ఆరోగ్య సంరక్షణ తదితర అంశాల్లో పేదలకు మద్దతు ఇవ్వాలన్నదే దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ సందర్భంగా, పట్టణానికి చెందిన పలువురు మహిళలు తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అర్జీలు సమర్పించగా, కార్యక్రమం కోలాహలంగా మారింది. ఎమ్మెల్యే చదలవాడ స్పందిస్తూ, అర్జీలను సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం వీలైనంత త్వరగా స్థలాల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేస్తాం, అని హామీ ఇచ్చారు. ఆర్డీవో మాట్లాడుతూ, పథకం అమలులో పేద కుటుంబాల గుర్తింపు, వారి అవసరాల అంచనా, సహాయ పంపిణీ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతున్నదని తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు నాయుడు జూలై 11న నిర్వహించిన పి4 సమీక్షలో నిర్దేశించిన లక్ష్యాల అమలుకు ఇది ఒక ప్రాధాన్యమైన అడుగని స్పష్టం చేశారు. ఈ సమావేశం పేదరిక నిర్మూలన దిశగా నరసరావుపేటలో ప్రారంభమైన సామూహిక చైతన్యానికి ప్రాతినిధ్యంగా నిలిచింది. ఈ సమావేశంలో ఆర్డీవో, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు మహిళ మృతి

### - మరో వ్యక్తికి తీవ్ర గాయాలు




**పెన్ పవర్, జులై 17,సంతమాగులూరు**

పిడుగుపాటుకు ఓ మహిళ మృతి చెందగా, మరో వ్యక్తి స్పృహ కోల్పోయిన సంఘటన సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే మండలం లోని ఏల్చూరు గ్రామానికి చెందిన అమలగిరి పద్మ (48) ఓరుగంటి సుబ్బారెడ్డి అను వారు పశువులను తోలుకొని సజ్జాపురం గ్రామానికి వెళ్లే దారిలో కొండబోడు, వాగు పక్కనే ఉన్న పొలాల్లోకి పశు గ్రాసం కొరకు గేదెలను తోలుకెళ్లింది. సాయంత్రం సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారి మేఘావృతమై, ఈదురు గాలులతో కూడిన వర్షపు జల్లులు పడ్డాయి. ఇదే సమయంలో ఉరుములు, మెరుపులు సంభవించి, పొలాల్లో గేదెలు వద్ద ఉన్న పద్మకి అతి సమీపంలో పిడుగు పడడంతో పద్మ అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ఆమెకు ఇద్దరు కుమారులు , ఒక కుమార్తె ఉన్నారు. పిడుగుపడిన సమీపంలో గేదెలు మేపుకుంటున్న ఓరుగంటి సుబ్బారెడ్డి అనే వ్యక్తికి పిడుగు మెరుపుల దాటికి స్పృహ తప్పి కిందపడిపోయాడు. అదే ప్రాంతంలో దూరంగా ఉన్న కొందరు పశువులు కాపరులు హుటాహుటిన అక్కడికి చేరుకొని సుబ్బారెడ్డికి సపర్యలు చేశారు. వెంటనే గ్రామస్థులకు సమాచారం అందజేశారు. పిడుగుపాటుకు గురైన సుబ్బారెడ్డిని కుటుంబ సభ్యులు వైద్యం కోసం తొలుత గ్రామంలో ఉన్న ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లగా ఆయన పరిస్థితి గమనించిన వైద్యుడు మెరుగైన వైద్యం కొరకు నరసరావుపేటకు తరలించాలని సూచించారు. వెంటనే గ్రామస్తులు సహాయంతో సుబ్బారెడ్డిని నరసరావుపేట వైద్యశాలకు తరలించారు. పిడుగుపాటుకు మృతి చెందిన పద్మ మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేటకు తరలించారు. ఈ సంఘటనతో ఏల్చూరు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## చీరాల మున్సిపల్ వైస్ చైర్మన్గా సుబ్బయ్య







**చీరాల,పెన్ పవర్,జులై 17**

చీరాల మున్సిపల్ నూతన చైర్మన్ గా మించాల సాంబశివరావు ను కౌన్సిలర్ అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి అందరికీ తెలిసిందే..అయితే గురువారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో జరిగిన నూతన వైస్ చైర్మన్ ఎంపిక ప్రక్రియ కొనసాగింది. ఈ ప్రక్రియలో వైస్ చైర్మన్ గా 14 వ వార్డు కౌన్సిలర్ పొత్తూరి సుబ్బయ్య ను కౌన్సిర్లు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య మాట్లాడుతూ మరో వైస్ చైర్మన్ ను త్వరలో ఎన్నుకోవడం జరుగుతుంది అన్నారు.ఈ ఎన్నిక ఎక్స్ ఆఫీషియో గా ఉన్న ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం ప్రొసిడింగ్ అధికారిగా ఉన్న ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, ఎన్నికల అధికారి వ్యవహరించిన జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్ల కు నియామక పత్రాలు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు.

## కేజీ విపి పోతవరం విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 17**

కె.జి. వి.పి పోతవరం నందు సియులైన సమగ్ర శిక్ష సేంట్ పి ఎం యు కో- ఆర్లి నేటర్ డా? కె. పి. వెంకట సుబ్బయ్య , మరియు ఏల్నాడు జిల్లా జిసిడిఓ డి. రేవతి పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో కార్యక్రమం ఏర్పాటు చేసి బత్తిడి లేని విద్య అభ్యసించుటకు తల్లిదండ్రుల పాత్ర మరియు, ఉపాధ్యాయు పాత్ర. పిల్లలతో వారు అవలంభించ వలసిన అంశాలు, సున్నిత మైన విషయాల్లో వారి యొక్క పాత్ర మరియు కెరీర్ గైడెన్స్ గురించి అవగాహ సదస్సు ఏర్పాటు చేశానా చేసి కాన్సిలింగ్ ఇచ్చారు.ఈ క్యాక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు కౌన్సిలర్ సి.వెవ్. ఫరీంద్ర కుమ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చెయ్యండి

### ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలను తీసుకెళ్ళుదాం

### ఎన్నికల హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను వంచించిన చంద్రబాబు

### జగన్ ను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు పార్టీ శ్రేణులు శాయశక్తులా కృషి చేయాలి

### పార్టీ కార్యకర్తలు, నాయకుల కష్టనష్టాలలో ఎల్లవేళలా తోడుగా ఉంటా

### మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ జులై 17**

ఈ నెల 21వ తేదీ నిర్వహించబోవు గిద్దలూరు నియోజకవర్గ విస్తృత స్థాయి ఏర్పాట్లపై గురువారం ఆరు మండలాల పార్టీ శ్రేణులతో గిద్దలూరు లోని వైసీపీ పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సోమవారం జరగబోవు నియోజకవర్గస్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చెయ్యాలని , ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలను తీసుకెళ్ళుదామని అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారని విరుచుకుపడ్డారు.రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టు బడి సాయం ఇంతవరకూ అందలేదన్నారు. బీసీ లకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా.. నిరుద్యోగ భృతి చెల్లింకుండా యువతను దగా చేశారన్నారు. 18 ఏళ్ళు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు.



చంద్రబాబు ఎన్నికల హామీలను క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరించి, ఏ విధంగా మోసం చేశారో ప్రజలను చైతన్యవంతులను చేయాలని పార్టీ శ్రేణులకు నాగార్జునరెడ్డి పిలు పునిచ్చారు. కూటమి మోసాలను వివరిద్దాం ఏడాది పాలనలో కూటమి నాయకులను నమ్మి ఓట్లేసిన ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాలన్నారు.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టిన బాబుష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుచేస్తూ 5 వారాల బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. నియోజక వర్గ సమావేశ అనంతరం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని అందరికీ తెలియజేయాలన్నారు. మండల స్థాయి నాయకులు గ్రామగ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేసిన అనంతరం ఆ గ్రామంలో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాల నను వివరించాలన్నారు. కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

**క్యూ ఆర్ కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలి...:** ప్రజలకు చేరువయ్యేందుకు ఈ కార్యక్రమంలో కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, ఈక్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని నాగార్జున రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో ఆరు మండలాల వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## పొదిలి మండలంలో చురుగ్గా సాగుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





**పొదిలి, పెన్ పవర్, జూలై 17**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ చేపట్టిన చంద్రబాబు ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పొదిలి ప్రాంతంలో చురుగ్గా సాగుతోంది ఈ మేరకు తెలుగుదేశం నాయకులు పొదిలితోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా సాగిస్తున్నారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ, వాటికి సంబంధించిన కరపత్రాలను కూడా అందజేస్తున్నారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పొదిలి ప్రాంతంలో తెలుగుదేశం నాయకులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా కార్యక్రమాన్ని నిర్వర్తిస్తూ అందరి చేత మన్ననలు పొందుతున్నారు.

## పొదిలిలో బి ఎల్ ఓ లకు శిక్షణా కార్యక్రమం



**పొదిలి, పెన్ పవర్, జూలై 17**

పొదిలిలో బూత్ లెవెల్ ఆఫీసర్లకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఓటర్ల జాబితా సవరణ, ఇంటింటి పరిశీలన తదితర వాటి గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పొదిలి మండల డిప్యూటీ తాసిల్దార్ ఎస్ సాజిదా, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ ప్రభావతి, శిక్షకులు బాల వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్లకు నియామక పత్రాలు అందచేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జులై 17**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ని గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కమిటీ గా నియమితులైన బైలడుగు బాలయ్య యాదవ్ కు , కంభం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కమిటీ గా నియమితులైన పూనూరు భూపాల్ రెడ్డి కి కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను చైర్మన్లు, కార్యవర్గ సభ్యులు దుశ్శాశాలువ పులమాలల్తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కమిటీ చైర్మన్లు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని , రైతు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. పదవులు ఒకవిధంగా ముండ్లకిరీటాలేనని జవాబుదారితనగా పనిచేసి ప్రజల ,రైతుల మన్ననలు పొంది ఆపదవులకు వన్నె తెచ్చి పులాకిరీటాలుగా మార్చుకోవాలన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్లు , డైరెక్టర్లు జవాబుదారీ పనిచేయాలన్నారు. ఎప్పుడు రైతుల తో ప్రజలతో మమేకమై రైతులకు మేలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్లు గోడి ఓబుల్ రెడ్డి, తోట మహాలక్ష్మి, కార్యవర్గ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు బుడత మధుసూదన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపిడిఓ గా భాధ్యతలు చేపట్టిన మురళి



**త్రిపురాంతకం పెన్ పవర్ జులై 17**

త్రిపురాంతకం మండల డిప్యూటీ ఎంపిడిఓగా ఎం మురళి గురువారం భాధ్యతలు చేపట్టారు. ఈయన దర్శి మండలంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ డిప్యూటీ ఎంపిడిఓగా పదోన్నతి పై ఇక్కడికి వచ్చారు.

## గిద్దలూరు సొసైటీ బ్యాంకు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దుత్తా బాల ఈశ్వరయ్య





**గిద్దలూరు పెన్ పవర్ జులై 17**

గిద్దలూరు పట్టణంలోని సొసైటీ బ్యాంకు చైర్మన్ గా గురువారం ఉదయం దుత్తా బాల ఈశ్వరయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు . మొదటగా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాలతో ఘన సన్మానం చేశారు. ఎమ్మెల్యే కి నోట్ బుక్స్, పెన్నులు, స్కేల్స్, పెన్సిల్స్, జామెంట్రీ బాక్స్ లు, అందచేశారు. ఈ సందర్బంగా సొసైటీ బ్యాంకు చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన బాల ఈశ్వరయ్య కి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం గిద్దలూరు పట్టణంలోని సొసైటీ బ్యాంకులో ప్రత్యేక పూజలు నిర్వహించి పదవీ బాధ్యతలు స్వీకరించారు. త్రిమెన్ కమిటీ మెంబర్స్ అయిన బద్రి గోపాల్ రెడ్డి, చల్లగల్ల ఆనందరావు లు పదవీ బాధ్యతలు చేపట్టారు.. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 17**


అవినీతి ప్రజా వ్యతిరేక విధానాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ వైసీపీ పార్టీ ఇంచార్జీ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. గురువారం స్థానిక వలేటివారిపాలెం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు షూరిటీ..మోసం గ్యారంటీ. రీకాలింగ్ మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా హాజరైన బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అని అందరితో ఓట్ల వేయించుకొని ఇప్పుడేమో అన్ని పథకాలు ఇచ్చానని చెబుతూ మోసం చేసి ఎవరైనా పథకాలు ఇవ్వలేదంటే వాళ్ళ నాలుక మందం అంటున్నారని తెలిపారు. అందుకే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ఒక క్యూఆర్ కోడ్ ద్వారా మోసం రికార్డుగా ఇస్తున్నాడని చెప్పారు . క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే చంద్రబాబు ఏం హామీలు ఇచ్చారో ఎంత నష్టపోయారో తెలుస్తుందన్నారు . అబద్ధాలని నిజం చేస్తున్నాయి . ఈ పచ్చ మీడియా చానళ్ళు అబద్ధాలని నిజంగా ఫేక్ ప్రచారం చేస్తున్నాయని




అందుకే ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్త ఇంటింటి తిరిగి చంద్రబాబు నాయుడు మోసాలను తెలియపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కాశీనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ యార్డ్ చైర్మన్







**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ జూలై 17**

మార్కాపురం నియోజకవర్గం జనసేన సమన్వయకర్త ఇమ్మడి కాశీనాథ్ ను మార్కెటింగ్ యార్డు చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, జనసేన డైరెక్టర్లు కలిసారు. గురువారం స్థానిక జనసేన కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలసి కాశీనాథ్ ను సత్కరించారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట రెడ్డిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. మార్కాపురం మార్కెట్ యార్డు ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని రైతుల కష్టాలు,నష్టాలు తెలిసిన వాడినినని వెంకటరెడ్డి అన్నారు. వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ తరుపున మార్కాపురం మార్కెట్ యార్డు డైరెక్టర్స్ గా పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, పూజా లక్ష్మీ, ప్రసాద్, చేతుల శ్రీనివాసులు, ఐనగంటి శైలజా నియమితులైన సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ శుభాకాంక్షలు తెలిపారు.

## టిడిపి నాయకులు పాలుగుళ్ల మల్లికార్జున్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ నేతలు కార్యకర్తలు

**మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి నివాస ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన జన్మదిన వేడుకలు.**



**కొమరోలు పెన్ పవర్ జూలై 17.**

కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాలుగుళ్ళ మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి నివాస ప్రాంగణంలో గురువారం మల్లికార్జున్రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఆ కార్యక్రమానికి హాజరైన తెలుగుదేశం పార్టీ ప్రముఖ నేతలు సంజీవరెడ్డి ,గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు షేక్ హసీనా , బిజ్జాల తిరుమలరెడ్డి( కొమరోలు తెలుగుదేశం పార్టీ కన్వీనర్) గజ్జలకొండ నారాయణ (జనసేన జిల్లా కార్యదర్శి) , న్యాయవాది పాలుగుళ్ల విజయకుమార్ రెడ్డి, కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్ ,పులకుర్తి వెంకటేశ్వర్లు ,మల్లికార్జున్ రెడ్డి మిత్రులు కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని, బిన్నీ భాష ,షాను, నాయబ్ రసూల్ ,కరీముల్లా తదితర నేతలు కార్యకర్తల హర్షద్వారాల మధ్య మల్లికార్జున్రెడ్డి కేక్ కట్ చేసి నేతలు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఆ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డికి సంజీవరెడ్డి తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మండల తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, కొమరోలు గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు .తన జన్మదిన వేడుకలకు హాజరై తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ నేతలు ,కార్యకర్తలకు మిత్రులకు మల్లికార్జున్రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.